మోదీ, దళారీ, దోపిడి, పాలక వర్గాలకు వ్యతిరేకంగా

విప్లవ ఐక్య ఉద్యమలను నిర్మిద్దాం

- జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్

విశ్వంభర, నాగోల్ : సిపిఐ(ఎమ్ ఎల్)రామచంద్రన్ పార్టీ జాతీయ కమిటీ సమావేశం ఈ నెల 28,29,తేదీలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ,పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎల్లుట్ల ఉపేందర్ అధ్యక్షతన నాగోల్ జరిగింది. ఈ సమావేశం లో పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ యావత్ ప్రపంచ ప్రఖ్యాత నక్సల్బరి ఉద్యమం దేశంతో పాటు విదేశాలను పేదల,కమ్యూనిస్టు ఉద్యమాలను ప్రభావితం చేస్తే, నేడు క్రియ శిల, విద్యార్థి,యువత, నిరుద్యోగం,అవినీతి,దళిత,మైనార్టీ, ఆదివాసి ప్రజలపై దాడులు,దేశ సంపద అంతా ,అదానీ, అంబానీ, చేతిలో పెట్టిన మోదీ&అమిత్ షా,కరుడు గట్టిన హిందూ వదులు,rss, అయోధ్య రామ్ మందిరంలో చెంద చోరీ చేసిన వారినందరినీ విద్యార్థి,యువత,12 ఏళ్ల హిందూ మతోన్మాద పాలనా ప్రభుత్వాలను ఢిల్లీ నాడి రోడ్లో మోకాళ్లపై కూర్చోబెట్టింది క్రియ శిల విద్యార్థి యువత, యువత సాధించిన విజయం చిన్న విషయం కాదని ,ప్రపంచ దేశాలు సైతం నివ్వెర పోయాయని , ఇది స్వతంత్ర భారతంలో సువర్ణ అవకాశం అని పేర్కొన్నారు ,బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 29 కార్మిక చట్టాలను ,నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చిందని, ఈ కోడ్స్ అమలైతే 8 గా లకు,బదులుగా 12 గా లు పని చెయ్యవలసి వస్తుందన్నారు,కనీస వేతనాల హక్కు, ఉద్యోగ భద్రత,కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు బలహీన పడతాయని,వెంటనే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు, ఈ దిశగా గ్రామ స్థాయి నుండి, ఢిల్లీ వరకు విప్లవ ,ప్రగతిశీల, సంస్కృతి సంస్థలు,అంబేద్కర్ వదులు,అందరూ పీడిత ప్రజల హక్కుల కోసం ప్రత్యామ్నాయ శక్తులుగా ఏర్పడాలని ,ఆదిశగా రామచంద్రన్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు.

సర్ పై అవగాహన కార్యక్రమం

విశ్వంభర, సరూర్ నగర్ : మహేశ్వరం నియోజకవర్గం శ్రీ రామకృష్ణాపురం డివిజన్ లో సర్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల లకు అవగాహన కల్పించి ఎన్యూమరేషన్ పత్రాలు అందజేసిన శ్రీరామ కృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత. మార్గదర్శి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ , డి పి ఎస్ స్కూల్ లో, వంశీ మోహన్ స్కూల్ లో, అల్కాపురి పార్క్ లో, ఆర్కేపురం సొసైటీ బిల్డింగ్ లొ, టెలిఫోన్ కాలనీ, సీనియర్ బిల్డింగ్ లో విజయపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కు సంబంధించిన బూతుల సూపర్వైజర్ , సైదులు, సత్యనారాయణ, ప్రభాకర్ ,ప్రవీణ్ కుమార్, నర్సింగరావు తో కలిసి ఓటర్లకు ఎన్యూమరేషన్ పత్రాలను అందజేసి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేశారు.

సర్ కార్యక్రమాన్ని ప్రతీ ఓటరు సద్వినియోగం చేసుకోవాలి : కొత్త రవి

విశ్వంభర, ఎల్బీనగర్ : ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా పాల్గొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని తెలంగాణ జన సమితి యువజన విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ కొత్త రవి పిలుపునిచ్చారు.ప్రజల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని దరఖాస్తుల సమర్పణ గడువును 2026 ఆగస్టు 10 వరకు పొడిగించినందున, ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఓటర్లు సర్ దరఖాస్తు ఫారాన్ని పూర్తిగా నింపి, అవసరమైన ధృవీకరణ పత్రాలను జత చేసి, సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ కు వెంటనే అందజేయాలని కోరారు. అలాగే, ఓటరు జాబితాలో తమ పేరు సక్రమంగా నమోదైందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు.

ఉద్యోగ విరమణ సన్మాన సభ

విశ్వంభర, మలక్ పేట్ : జిపిఎస్ కాలదేరా లో ఎస్ జి టి గా విధులు నిర్వహించిన బత్తుల సుజాత ఉద్యోగ విరమణ సన్మాన సభ కాలదేరా పాఠశాల ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పి ఆర్ టి యు టి ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు టి తిరుపతి రెడ్డి హాజరై సుజాత సేవలను కొనియాడారు. అనంతరం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి ఆంజనేశ్వరరావు, కె వెంకట్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు మందడి వెంకట్ రెడ్డి , రాష్ట్ర నాయకులు సురేందర్ , సాంబశివరావు , రఘువీరా రెడ్డి పాల్గొని సుజాత టీచర్ ని ఘనంగా సన్మానించారు.డిఇఓ ఆఫీస్ నుండి సీనియర్ అసిస్టెంట్ అయిన రాణి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నాగోలులోని సెంట్ జాన్సన్ స్కూల్‌లో ఘనంగా ఇన్వెస్టిచర్ సెర్మని

విశ్వంభర, నాగోల్ : విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానం, సేవాభావాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో సెంట్ జాన్సన్ స్కూల్‌లో శుక్రవారం ఇన్వెస్టిచర్ సెరిమనీని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రామ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ మమతారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన విద్యార్థి క్యాబినెట్ సభ్యులకు బ్యాడ్జీలు, సాష్‌లు అందజేసి బాధ్యతల ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్య అతిథులుగా.. నాగోల్ పోలీస్ స్టేషన్ సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ హాజరు అయ్యారు. మాట్లాడుతూ "నాయకత్వం అనేది హోదా కాదు.. బాధ్యత. నిజమైన నాయకుడు తన మాటలతో కాకుండా తన ఆచరణతోనే ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాడు. క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావం, అంకితభావంతో పనిచేసే వ్యక్తికే సమాజంలో గౌరవం లభిస్తుంది. విద్యార్థులు చిన్నప్పటి నుంచే మంచి విలువలను అలవర్చుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించగలరు" అని పేర్కొన్నారు. ఎస్సై శివ నాగ ప్రసాద్ మాట్లాడుతూ ఇన్వెస్టిచర్ సెరిమనీ విద్యార్థుల్లో నాయకత్వ నైపుణ్యాలను వెలికితీసే ముఖ్యమైన కార్యక్రమమని పేర్కొన్నారు. విద్యార్థి నాయకులు తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తూ పాఠశాలలో క్రమశిక్షణ, ఐక్యత, సహకార భావనను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

టామ్‌కామ్‌ను మరింత బలోపేతం చేయాలి

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ టామ్‌కామ్‌ను మరింత బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పాస్‌పోర్టు నుంచి విదేశీ కంపెనీల్లో ఉద్యోగాల వరకు టామ్‌కామ్ బాధ్యత తీసుకోవాలని సీఎం సూచించారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ బోధి పెవెలియన్‌లో స్కిల్స్, క్యాపిటల్, నాలెడ్జ్ ట్రెయినింగ్ ఇనీషియేటివ్ శాఖ(శక్తి) కార్యక్రమాలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు.

విశ్వంభర, హైదరాబాద్: విదేశాల్లో ఉద్యోగాలకు అవసరమైన శిక్షణ, ఉద్యోగ మేళాలతో పాటు ఉద్యోగార్థులకు అవసరమైన పాస్‌పోర్టు, ఆయా దేశాల్లో వారికి ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యతను టామ్‌కాం తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. శక్తి శాఖపై ఆ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఉత్తర తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో కార్మికులు మధ్య ప్రాచ్య దేశాలకు వెళుతుంటారని, ఈ క్రమంలో వారు ఏజెంట్ల చేతిలో మోసపోయి ఇబ్బందిపడుతున్నారని సీఎం తెలిపారు. ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లే వారికి పాస్‌పోర్టులు ఇప్పించడంతో పాటు వారు వెళ్లే దేశాల్లోని మ్యాన్ పవర్ కంపెనీలతో ఒప్పందాలను టామ్‌కాం చేసుకోవాలని సీఎం సూచించారు. విదేశీ కంపెనీలతో టామ్‌కాం ఒప్పందం చేసుకోవడం ద్వారా అక్కడకు వెళ్లిన వారికి ఏవైనా ఇబ్బందులు ఎదురైతే చర్చలు జరపడానికి, వారికి న్యాయం చేయడానికి వీలుంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. కార్మికులను విదేశాలకు తరలించే ఏజెంట్ల వివరాలు సేకరించి.. వారు పంపించే ప్రతి వ్యక్తి వివరాలు నమోదు చేయాలని సీఎం సూచించారు. ఈ వ్యవహారాల పర్యవేక్షణకు టామ్‌కాంకు మాజీ ఐఎఫ్ఎస్ అధికారిని సీఈవోగా నియమిస్తామని సీఎం తెలిపారు. ఉద్యోగార్థులకు లైట్ మోటార్ వెహికల్, హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్‌లో నూ శిక్షణ ఇప్పించాలని సీఎం సూచించారు.యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో నూతన ఆవిష్కరణలకు అవసరమైన రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. జర్మనీ, జపనీస్, కొరియన్, చైనీస్, రష్యన్ తదితరు భాషలు నేర్చుకునేందుకు వీలుగా స్కిల్ యూనివర్సిటీలో ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పాలన్నారు. విదేశీ భాషలు నేర్పేందుకు స్థానికంగా ఆ భాషలో పట్టున్న వారితో పాటు ఆయా దేశాలకు చెందిన శిక్షకులను రప్పించాలని సీఎం అన్నారు. యూనివర్సిటీ ప్రాంగణంలో రీలొకేటెడ్ చెట్లను నాటాలని సీఎం సూచించారు. ఉన్నత విద్యకు వెళ్లే విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు ఇచ్చినట్లే, బ్లూ కాలర్ జాబ్‌లకు శిక్షణ పొందేవారందరికీ స్కాలర్‌షిప్‌లు ఇచ్చే అంశంపై అధ్యయనం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలలు, ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు పెద్ద కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఓ వైపు చదువుకుంటూనే, మరో వైపు ఇంటర్న్‌షిప్ చేయడం ద్వారా వారికి స్టైఫండ్ లభిస్తుందని, భవిష్యత్‌లో చేయబోయే ఉద్యోగానికి సంబంధించిన నైపుణ్యాలు నేర్చుకుంటారన్నారు. ఏటీసీల్లో EV సర్వీసులకు సంబంధించిన కోర్సులు, డ్రోన్ టెక్నాలజీ కోర్సులు ప్రవేశపెట్టాలని సీఎం సూచించారు. ఈవీల వాడకం విపరీతంగా పెరిగిన నేపథ్యంలో వాటి సర్వీసింగ్ చేయగలిగిన వారు అవసరమన్నారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం భారీగా పెరుగుతున్నందున డ్రోన్ టెక్నాలజీ కోర్సు ఉండాలని సీఎం సూచించారు. దేశీయంగానూ, విదేశాల్లోనూ నర్సుల సేవలకు భారీ డిమాండ్ ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పలు అభివృద్ధి చెందిన దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతుండడంతో ఇంటికో నర్సు డిమాండ్ ఉందన్నారు. పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నర్సింగ్ కళాశాలలకు అనుమతులు ఇస్తున్నట్లు సీఎం తెలిపారు. సమీక్షలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.శ్రీధర్, శక్తి కార్యదర్శి హరిచందన, ఉపాధి, శిక్షణ డైరెక్టర్ నిర్మలా కాంతి వెస్లీ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ జాయింట్ కమీషనర్ డా. తిప్పర్తి యాదయ్య పదవి విరమణ కార్యక్రమం నాగోల్ లోని దేవకీ కన్వెన్షన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీత్రీ న్యూస్ ఛానల్ , విశ్వంభర దినపత్రికల సీఎండీ డా . కాచం సత్యనారాయణ పాల్గొని పూలబొకేను అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీత్రీ న్యూస్ ఛానల్ డైరెక్టర్ కాసం ఏకసాయి, ఇరుగు శ్రీధర్ , పల్లె వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

- విశ్వంభర, నాగోల్

సామాజిక సేవాలో ప్రజలకు మరింత సేవలు అందించాలి

ప్రొఫెసర్ కోదండరాం

విశ్వంభర, నాగోల్ : విశ్రమించకుండా సామాజిక సేవా రంగంలోకి వచ్చి ప్రజలకు మరింత సేవలు చేయాలని డాక్టర్ తిప్పర్తి యాదయ్యకు ఎమ్మెల్సీ, టీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం సూచించారు. ఎంఎంపీ జాయింట్ కమిషనర్లు డాక్టర్ తిప్పర్తి యాదయ్య, మోహన్ రెడ్డి ల పదవీ విరమణ వేడుకలు శుక్రవారం నాగోలులోని దేవకీ కన్వెన్షన్ వెంటర్లో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీలు ప్రొ. కోదండరాం, నెల్లికంటి సత్యం, సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, ప్రజాగాయకురాలు విమలక్క ,సమాచార శాఖ మాజీ చైర్మన్ కట్ట శేఖర్ రెడ్డి, గీతకార్మికుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ తో పాటు ఇతర ప్రముఖులు విచ్చేసి వారిని శాలువాలతో సన్మానించి, పూలమాలలు, పుష్పగుచ్చాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రొ. కోదండరాం మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే ప్రజా సేవ చేయాలన్న సంకల్పం ఉన్న తిప్పర్తి యాదయ్య. ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యతలు చేపడుతూనే తోటి ఉద్యోగుల సమస్యలపైనా తనవంతుగా పోరాటాలు చేశారని గుర్తు చేశారు. పదవీ విరమణానంతరం ఏ మాత్రం విశ్రమించకుండా ప్రజా సేవ చేసేందుకు సామాజిక రంగంలోకి రావాలంటూ ఆహ్వానించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్లు రఘుప్రసాద్, రవి కిరణ్, శంకరయ్య, మాజీ ఎమ్మెల్యే ఉజ్జని యాదగిరిరావు, ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా, జర్నలిస్టులు ప్రవీణ్ కుమార్, పల్లె వెంకన్న,చిత్రం వైదులు, కటకం సుబాష్, సుంకరి చంద్రశేఖర్ గౌడ్, దేవర్ల మహేష్, దండెంపల్లి మహేష్ బాబు, శ్రీధర్, అరుణ్ గాడ్ వివిధ శాఖల అధికారులు, విశ్రాంత ఉద్యోగులు, వివిధ పార్టీల నాయకులు ఉన్నారు.

రూ.8 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలి

విశ్వంభర, సరూర్ నగర్ : జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య పిలుపు మేరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిర్వహించిన విద్యార్థుల మహా ర్యాలీలు, కలెక్టరేట్-ఆర్డీవో-ఎంఆర్ఓ కార్యాలయాల వరకు చేపట్టిన ప్రదర్శనలు విజయవంతంగా జరిగాయని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, బీసీ జాక్ స్టేట్ కోఆర్డినేటర్ గుజ్జ సత్యం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో గుజ్జ సత్యం మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోవడంతో రాష్ట్రంలోని వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పరీక్షలు, సర్టిఫికెట్లు, ప్లేస్‌మెంట్లు, ఉన్నత విద్య అవకాశాలు కూడా ప్రభావితమవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని 14 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన సుమారు రూ.8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, అలాగే గతంలో అమలులో ఉన్న విధానంలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మన ఆలోచన సాధన సమితి (మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు , బీసీ సమన్వయ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత, బీజేపీ రాష్ట్ర కన్వీనర్ కర్నాటి ధనంజయ, సోషల్ జస్టిస్ పార్టీ వ్యవస్థాపకులు చామకూర రాజు, సోషల్ జస్టిస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి కేవీ గౌడ్, బ్రహ్మయ్య, విద్యార్థి నాయకులు గుర్రం శ్రవణ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

హైడ్రా విశ్వసనీయతకు రాజ్యాంగబద్ధ పరిపాలన అత్యంత అవసరం

విశ్వంభర, హైదరాబాద్ : హైడ్రా విశ్వసనీయతకు రాజ్యాంగబద్ధ పరిపాలన, కోర్టు ఆదేశాల అమలు, సమాన న్యాయం అత్యంత అవసరమని సామాజిక కార్యకర్త, న్యాయవాది వి. రవికృష్ణ అన్నారు.తెలంగాణలో చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములు, ప్రజా పార్కులు మరియు ఇతర ప్రజా ఆస్తులను రక్షించాలనే గొప్ప లక్ష్యంతో హైడ్రా ఏర్పాటు చేయబడిందని, ఆ లక్ష్యానికి ప్రతి చట్టాన్ని గౌరవించే పౌరుడు మద్దతు ఇవ్వాలని న్యాయవాది, సామాజిక కార్యకర్త వి. రవికృష్ణ పేర్కొన్నారు.ఇటీవల హైడ్రా వ్యవహారంపై గౌరవ తెలంగాణ హైకోర్టు చేసిన వ్యాఖ్యలు, ప్రస్తుత కమిషనర్ స్థానంలో మరో అనువైన అధికారిని నియమించాలని చీఫ్ సెక్రటరీకి ఇచ్చిన ఆదేశాలు, అనంతరం హైడ్రా "సమాంతర ప్రభుత్వంలా పనిచేస్తుందా?" అనే ప్రశ్న లేవనెత్తడం వంటి పరిణామాలను ప్రభుత్వం అత్యంత గంభీరంగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వానికి లేదా అధికారులకు ఏదైనా న్యాయస్థాన తీర్పుపై అభ్యంతరాలు ఉంటే, రాజ్యాంగం కల్పించిన చట్టబద్ధ మార్గం అప్పీల్ చేయడమే తప్ప, కోర్టు ఆదేశాలను అమలు చేయకుండా ఉండడం కాదని పేర్కొన్నారు.గత మూడు సంవత్సరాలుగా అమీన్పూర్, బీరంగూడ ప్రాంతాల్లోని పలు భారీ ఆక్రమణలపై తాను పలు మార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, వాటిపై కూడా ఇతర ప్రాంతాల మాదిరిగానే పారదర్శకంగా, నిష్పాక్షికంగా, సమానంగా చర్యలు తీసుకోవాలని కోరారు.అమీన్పూర్ పెద్దచెరువు ఎఫ్టీఎల్ బఫర్ జోన్ ప్రాంతాలకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయని తెలిపారు. హైడ్రా నాయకత్వంపై మాట్లాడుతూ, ఇది ఐపిఎస్ అధికారులపై విమర్శ కాదని స్పష్టం చేశారు.ఐపిఎస్ అధికారులు నేర పరిశోధన, శాంతిభద్రతల పరిరక్షణలో అత్యున్నత నైపుణ్యం కలిగిన వారేనని, అయితే హైడ్రా ప్రధాన బాధ్యతలు రెవెన్యూ పరిపాలన, భూ రికార్డులు, సర్వేలు, సాగునీటి చట్టాలు, వాల్టా, మున్సిపల్, పట్టణాభివృద్ధి చట్టాలు, వివిధ శాఖల సమన్వయం వంటి అంశాలకు సంబంధించినవని తెలిపారు. అదేవిధంగా కోర్టు ఆదేశాలను సమర్థవంతంగా అమలు చేయడానికి, అనవసర న్యాయ వివాదాలను నివారించడానికి బలమైన న్యాయ బృందాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు."ప్రభుత్వం ప్రకటించినట్లుగా ఏ ఆక్రమణదారునినీ వదిలిపెట్టకూడదు. అదే సమయంలో చిన్నా, పెద్దా, ప్రభావశీలులా, సాధారణ ప్రజలా అనే తేడా లేకుండా చట్టాన్ని సమానంగా అమలు చేయాలి. అదే ప్రజాస్వామ్యంలో చట్ట పరిపాలనకు నిజమైన నిదర్శనం" అని వి. రవికృష్ణ పేర్కొన్నారు.ఈ విజ్ఞప్తిని తాను పూర్తిగా ప్రజా ప్రయోజన దృష్ట్యా, ప్రభుత్వం, న్యాయవ్యవస్థ మరియు ప్రభుత్వ అధికారుల పట్ల పూర్తి గౌరవంతో చేస్తున్నానని తెలిపారు.

ఆర్యవైశ్య బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

విశ్వంభర, నార్కెట్పల్లి : చెరువుగట్టులోని రామలింగేశ్వర స్వామి దేవస్థానంలోని దుకాణము ఇల్లులు పూర్తిగా దగ్ధమై అవస్థలో ఉన్న రెండు కుటుంబాలకు వైశ్య వికాస్ వేదిక తరపున కాచం సత్యనారాయణ 30 వేల రూపాయలు,నల్గొండ వ్యాపారవేత్త ఉప్పలకోటయ్య రూ. 6000 రంగ శ్రవణ్ కుమార్ కర్నాటి ఎల్లయ్య కు ఇవ్వనైనది. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తేలుకుంట్ల చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి లక్ష్మి శెట్టి శ్రీనివాస్ చందూరు ఒకటవ వార్డు కౌన్సిలర్ తేలుకుంట్ల రాజకుమారి బెస్ట్ సేవా సొసైటీ అధ్యక్షులు బుక్కా ఈశ్వరయ్య కాచం శేఖర్ వాస విద్యాసాగర్ బుస్సా శ్రీనివాస్ నార్కట్పల్లి మండల అధ్యక్షులు బిల్లకండి శ్రీకాంత్ పట్టణ అధ్యక్షులు పసునూరి శ్రీనివాస్ గౌరవ అధ్యక్షులు ఇడు కుల్ల బిక్షమయ్య దేవస్థాన కమిటీ డైరెక్టర్ ఇడుకుళ్ళ సంపత్ వాసవి అన్నపూర్ణ సత్రం అధ్యక్షులు రంగా సీతయ్య పట్టణ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

యూకేలో తెలుగు పేజెంట్ ఘన విజయం
హైదరాబాద్‌లో విజేతల మీడియా ముఖాముఖి

విశ్వంభర, హైదరాబాద్ : యునైటెడ్ కింగ్‌డమ్‌లో తొలిసారిగా నిర్వహించిన తెలుగు పేజెంట్ యూకే-2026 విజేతలు శుక్రవారం హైదరాబాద్‌లో మీడియాతో ముఖాముఖి నిర్వహించారు. జూబ్లీహిల్స్‌లోని గ్రీజ్ మంకీ రెస్టారెంట్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విజేతలు తమ అనుభవాలను పంచుకున్నారు. దేశీ ఈవెంట్స్ వ్యవస్థాపకురాలు ప్రీతి పులిపాక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పేజెంట్ యూకేలోని తెలుగు ప్రవాసుల్లో విశేష ఆదరణ పొందింది. ప్రతిభ, ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వం, నాయకత్వ లక్షణాలు, తెలుగు సంస్కృతిపై గర్వాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. జూలై 11, 12 తేదీల్లో లండన్‌లో నిర్వహించిన తొలి ఎడిషన్‌లో మిస్టర్, మిస్, మిసెస్, టీన్స్, కిడ్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో కిడ్స్ విభాగంలో ఈతన్ యండ్రపాటి, షానయ పల్లెర్ల, టీన్స్ విభాగంలో క్రిస్సీ యండ్రపాటి, శ్లోక కర, మిస్ విభాగంలో సంజనా పప్పు, మిసెస్ విభాగంలో సౌజన్య మిరుద్దోడి పాల్గొన్నారు. అంతర్జాతీయ వేదికపై తెలుగు సంస్కృతికి ప్రాతినిధ్యం వహించడం గర్వకారణమని వారు తెలిపారు. త్వరలో విడుదల కానున్న 'ఎపిక్' తెలుగు సినిమా ప్రచారాన్ని నిర్వహించడం ద్వారా భారత్-యూకే మధ్య సాంస్కృతిక బంధాలు మరింత బలపడ్డాయని నిర్వాహకులు పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంలో 'పుష్ప' ఫేమ్ నటుడు జగదీష్, దర్శకుడు తరుణ్ ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రీతి పులిపాక, పోటీదారులు, స్పాన్సర్లు, న్యాయనిర్ణేతలు, వాలంటీర్లు, మీడియా భాగస్వాములు, యూకే తెలుగు సమాజానికి కృతజ్ఞతలు తెలిపారు.

రిపోర్టర్లు కావలెను

V3 NEWS
ప్రజా "విశ్వంభర" తెలుగు దిన పత్రిక

ప్రముఖ టీవీ ఛానల్, తెలుగు దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లాలు, మండలాల వారిగా రిపోర్టర్లు, కెమెరామెన్స్, వీడియో ఎడిటర్స్, న్యూస్ పేపర్ డిజైనర్స్, గ్రాఫిక్ డిజైనర్, సబ్-ఎడిటర్లు, యాంకర్స్, PCR ఆపరేటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ పని చేయుటకు అనుభవం, ఆసక్తి గలవారు కావలెను.

సంప్రదించవలసిన చిరునామా
ఫ్లాట్ నెం. 204, 2వ అంతస్తు, బాదం కాంప్లెక్స్, మెట్రో పిల్లర్ నెం. 1560 ఎదురుగా, చైతన్యపురి × రోడ్స్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500 060. తెలంగాణ.

సెల్: 9441222429, 8885402108